ప్రముఖ [illegible]
ప్రజాశక్తి సాహిత్య [illegible]
నవంబర్ 1987

కె. బాలగోపాల్

# సాహిత్యం - తాత్విక నేపథ్యం

ఇవ్వాళ 'సాహిత్యం'గా చలామణి అవుతున్న సరుకును తయారు చేసే వాళ్లు చాలా మంది బహుశా ఈ శీర్షికను చూసి ఉలిక్కిపడతారేమో. రచన అంటే ఏదో చేస్తుంటాం గాని దానికి తాత్విక నేపథ్యం ఏమిటి, తాత్విక భూమిక ఏమిటి అని అడుగుతారేమో.

తత్వశాస్త్రం చదువుకున్న వాళ్లకే తాత్విక దృక్పథాలూ ఆధ్యాత్మిక అభిప్రాయాలూ ఉంటాయనీ, మామూలు మానవులకు ఆ గొడవలేమీ ఉండవనీ చాలా మంది అనుకుంటారు. మనం జీవశాస్త్రం చదువుకున్నా చదువుకోకున్నా మనకు శరీరం, ప్రాణం ఉన్నట్టే, తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేసినా చేయకున్నా మనుషులందరికీ ఒక తాత్విక దృక్పథం ఉంటుంది. లేదనుకొని అమాయకంగా ఆత్మవంచన చేసుకోవడం క్షంతవ్యం అవునో కాదో గాని, తెలిసీ ఇతరులను వంచించడం ఎంత మాత్రం క్షమార్హం కాదు. ఆ పని చేసే వాళ్లు సాహిత్యకారులలో చాలా మందే ఉన్నారు.

ప్రతి సమాజంలోనూ అధిపత్య స్థానంలో ఒక తాత్విక దృక్పథం ఉంటుంది. అది ఆ సామాజిక వ్యవస్థను నిలబెట్టే భావజాలం. ఆ సామాజిక వ్యవస్థలోని అసమానతలను పీడితులు ఆమోదించడానికి అది దోహదం చేస్తుంది. పాలక వర్గాలలో లేక 'మధ్య తరగతి'లో పుట్టి పెరిగిన వాళ్లకు తెలిసి అయినా తెలియక అయినా ఈ దృక్పథమే అలవడుతుంది. పీడిత వర్గాల దృక్పథంలో సహితం ఈ పాలక వర్గ ప్రాపంచిక దృక్పథం చాలా బలంగా ఉంటుంది. ఒక్కొక్కసారి పీడిత వర్గాలు తిరుగు బాటు చేసేటప్పుడు కూడ పాలకవర్గ భావజాలాన్ని వదిలించుకోలేకపోవడం కనిపిస్తుంది. అప్పుడు వాళ్ళు తమ తిరుగు బాటు ఫలితంగా కొత్త వ్యవస్థను నిర్మించడం బదులు పాత వ్యవస్థను పునర్నిర్మిస్తారు.

1857 లో జరిగిన బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటు గురించి ఒక చరిత్రకారుడు ఒక విచిత్రమయిన కథ చెప్తాడు. ఆ తిరుగుబాటుకు బ్రిటిష్ వాళ్లు 'సిపాయి తిరుగుబాటు' అని పేరు పెట్టినప్పటికీ, ఆనాడు ఉత్తర భారత దేశ గ్రామీణ ప్రాంతాలలో అనేక తిరుగు బాట్లు జరిగాయి. వాటిలో ఒకటి మధుర

జిల్లాలో జరిగింది. దీనికి నాయకుడు దేవీ సింగ్ అనే మోతుబరి. ఇ
నాయకత్వంలో 14 గ్రామాలు బ్రిటిష్ పాలన నుండి కొద్ది కాలం పాటు విము
అయ్యాయి. వాటికి దేవీ సింగ్ తనను తాను రాజుగా ప్రకటించుకొని, పూ
కాలపు రాజుల లాగా 'రాజాధి రాజ, దీన జన నాథ....' అని బిరుదులు తగిలి
కోవడమే కాక, తాను ఏ బ్రిటిష్ వాళ్ళకు వ్యతిరేకంగా పోరా... చేసాడో వ
పద్ధతిలో ఆ 14 గ్రామాలకు ఒక బోర్డ్ ఆఫ్ రెవెన్యూను, ఒక కమిషనర్,
ఒక పోలీస్ సూపరింటెండెంట్‌నూ, ఒక మేజిస్ట్రేటునూ, ఆ మేజిస్ట్రేటు తీ
మీద అప్పీల్‌కు పోవడానికి ఒక సుప్రీం కోర్టునూ కూడ నియమించాడంట!

వ్యవస్థనూ అందులోని దోపిడీనీ అసమానతలనూ అన్యాయాన్నీ నిల
డానికి పనిచేసే పాలక వర్గాల భావజాలం ఇంత బలంగా ఉంటుం
అటువంటప్పుడు ప్రజల క్షేమం కోరేవారు - తిరుగు బాటు దార్లుగానీ రచయిత
కానీ - ఎంతో అప్రమత్తంగా ఉండాలి. మన ఆలోచనల మూలం ఏమిటో, ఇ
ఎవ్వరికి ఉపయోగపడతాయో, ఎవ్వరిని అణచివేయడానికి అవి కల్పించబడ్డా
వివేచించకుండ 'ఇవి నా స్వంత ఆలోచనలు, స్వతంత్రమయిన భావాలు, నే
ఎవ్వరికీ విధేయుడిని కాను, ఏ వర్గానికీ బానిసను కాను' అనుకోవడం చా
పొరబాటు. 'స్వంతం' అనుకునేవీ "స్వతంత్రం" అనుకునేవీ సమాజం నుం
వస్తాయి. వాటి పట్ల బాధ్యతాయుతమయిన నిబద్ధత ఉండడం 'స్వంతం' అం
అర్థం. వాటిని చైతన్య పూరితంగా ఆమోదించడం 'స్వతంత్రం' అంటే అర్థ
ఈ రెండింటికీ ముందు అవి సమాజంలో ఏ కోణం నుండి వచ్చాయో, ఏ మూలా
పుట్టాయో, ఏ ప్రయోజనాన్ని సాధిస్తాయో, ఏ విలువలకు ప్రాతినిధ్య
వహిస్తాయో, ఎవరికి ఉపయోగ పడతాయో, చూడడం అవసరం. లేకపో
దేవీ సింగ్ లాగ "పాత చెత్త" నంతా వీరోచితంగా ధ్వంసం చేసి తిరిగి పా
చెత్తనే సృష్టిస్తాం.

ఈ జాగ్రత్త రచయితలకు మరీ అవసరం. ఎందుకంటే రచన అ
ప్రత్యక్షంగా భావాలకూ భావజాలానికీ సంబంధించినది. మనం చేసే ఏ ప
అయినా మన భావాలచేత, మనం తెలిసో తెలియకో ఆమోదించే భావజాలంచేత
ప్రభావితం అవుతుంది. అయితే అన్ని పనులలోనికీ 'రచన' అనే దానికి ఉం
విశిష్టత ఏమిటంటే అది అట్లా ప్రభావితం కావడమే కాక, ఆ భావాలనూ భా
జాలాన్నీ ప్రచారం చేస్తుంది కూడ. మనం ఏ భావాల ప్రభావంలో ప్రవ

స్తున్నామో తెలియకుండ నడచుకోవడం తప్పయితే, ఏ భావాలను ప్రచారం
చేస్తున్నామో ఆలోచించకుండ రచన చేయడం దానికి పదిరెట్లు తప్పు.

ఇవ్వాళ రచనలు చేస్తున్న వాళ్లంతా తమ ఆలోచనలను విమర్శనాత్మ
కంగా విశ్లేషించుకుంటే అందులో ఏ భావాలు కనబడతాయి? సంప్రదాయికంగా
మన దేశంలో వస్తూన్న వర్ణ ధర్మం, కులవివక్ష, రాజభక్తి, స్త్రీలపట్ల న్యూనతా
భావం, 'కర్మ' 'ప్రారబ్ధం' 'నాసదీరాత' మొదలయిన భావాలు. మిధ్యావాదం
జీవితం తుచ్ఛమయినదనీ, జన్మ రాహిత్యమే ఆత్మ ధ్యేయం అనీ నమ్మకం- ఈ
విశ్వాసాలు రకరకాల ముసుగులలో, ఒక్కొక్కసారి చాలా ఆధునిక మయిన
ముస్తాబులో, ఎందరు రచయితల మనసులలో లేవు? ఉగ్గుపాలతో జీర్ణించుకున్న
ఈ భావాలను వదిలించుకోవడానికి ఎంతో చైతన్యపూరితమయిన ఆత్మ విమర్శనా
దృక్పథం అవసరం కాదా? మన మీద మనం పోరాటం చేసుకోవలసిన అవ
సరం లేదా? తాను 'స్వతంత్రం'గా ఆలోచిస్తున్నానని నమ్మే రచయిత -
'స్వతంత్ర' మయిన ఆలోచన సొంతం అనే అహంభావంవల్ల - ఈ ఆలోచనలే
చేయడం లేదా?

'ఆధునిక మయిన ముస్తాబులో' అన్నాను. చేసేవి పాత ఆలోచనలే
అయినా సామ్రాజ్యవాద భావజాలం ప్రభావం వల్ల అవి తరచుగా చాలా ఆధునిక
మయిన రంగులు పూసుకొని వస్తాయి. చేతబడిలాంటి మంత్ర తంత్రాల పట్ల
నమ్మకాన్ని వ్యాపార సరుకు చేసి నవలలు అమ్ముకోవడం కోసం అత్యాధునికంగా
అనిపించే అణుశాస్త్ర పరిభాషనూ మనస్తత్వశాస్త్ర పరిభాషనూ ఉపయోగించే
రచయితల విషయంలో ఈ ముసుగు స్పష్టంగా వుంది. దానికి విపరణ అక్కర
లేదు. అయితే అంత మరీ చవకబారు కాని రచనలలో కూడ కొంచెం జాగ్రత్తగా
విశ్లేషిస్తే ఈ విషయం చక్కగానే కనిపిస్తుంది. సాంకేతిక పురోగతిని ఆరా
ధించడం సామ్రాజ్యవాద దృక్పథం లక్షణాలలో ఒకటి. ఈ 'హైటెక్నాలజీ'
మోజు ఇప్పుడు వారపత్రికలలో వస్తూన్న నవలలలో చాలా కనబడుతుంది.
మనుషులలో అభిమానించే లక్షణాలకు కూడ మానవ స్వభావంకంటె కంప్యూటర్
లేక రొబోట్ స్వభావమే ఎక్కువ ఉంటుంది. తడబాటులేని సాహసం, గురితప్పని
దాకచక్యం, నిశ్చితమయిన వివేచన, అలసట ఎరుగని పరిశ్రమ, క్షణాలమీద
సంక్లిష్టమయిన నిర్ణయాలు చేసే నేర్పు-మనుషులలో సామ్రాజ్యవాద భావజాలం
అభిమానించే లక్షణాలు ఇవి. ఇప్పుడు వస్తూన్న 'హైటెక్నాలజీ' నవలా

సాహిత్యంలో - ఇంగ్లీషులోనూ తెలుగులోనూ కూడ - ఈ కోవకు చెంద మనుషుల చిత్రీకరణ బాగా ఆదరణ పొందింది. ఇంగ్లీష్‌లో - ముఖ్యం అమెరికాలో - బెస్ట్ సెల్లర్స్‌లో ఆమోదం పొంది తెలుగులోకి తర్జుమా అ తోంది. ఇది సమగ్ర రూపంలో ఉన్నప్పుడు సులభంగానే గుర్తు పట్టవచ్చు కాని సామ్రాజ్యవాదం ప్రభావంలో ఉన్నాయని మనం మామూలుగా ఊహించ ఎన్నో రచనలలో ఈ లక్షణం కనబడుతుంది. అప్పుడు గుర్తు పట్టడం అం సులభం కాకపోవచ్చు.

అయితే, యంత్రం సామర్థ్యం చాలా సంకుచితమయినది. యంత్ర తాను చేసే పనిలో ఎంత నేర్పరో ఇతర విషయాలలో అంత నిస్సహాయం ఉంటుంది. ఇనుము ఖనిజంతో నిండిన వలభై పెట్టెలను అలవోకగా లాక్కు వెళ్లే డీసెల్ ఇంజను, పట్టాలకు అడ్డంగా గేదె నిలబడితే దాన్ని పక్కకు లా లేదు. దానంతట అదే పక్కకు పోయే దాకా ఆగవలసిందే, లేదా దాన్ని చంపి చక్రా కింద నలిపి వేయవలసిందే. ఒక విషయం పట్ల సంపూర్ణ సామర్థ్యం, మొత్త పరిస్థితుల పట్ల అసహాయత, యంత్ర లక్షణాలలో ప్రముఖమైనవి. కంప్యూట యినా రొబోట్లయినా ఇంతే - పరిమాణంలో తేడాయే తప్ప గుణంలో ఈ సంక చితత్వానికి అవి మినహాయింపుకాదు.

మనిషికి, ఇందుకు భిన్నంగా, ఏ ఒక విషయంలోనూ తడబాటులే సామర్థ్యం ఉండదుగానీ పది విషయాలను ఒకేసారి పరిగణనలోకి తీసుకు స్పందించే నేర్పరితనం ఉంటుంది. అకస్మాత్తుగా అనూహ్యమయిన విపత్తి వచ్చిపడినా ఏదో ఒక మేరకు ఎదుర్కొనే శక్తి ఉంటుంది. ఒక ప్రముఖ గణి శాస్త్రవేత్త అన్నట్టు కంప్యూటర్ సెంటర్‌లోకి అకస్మాత్తుగా పెద్దపులి వస్తే అన్ని కోట్లు ఖరీదు చేసే కంప్యూటర్ ఏమి చేయలేదుగాని, నిరక్షరాస్యుడయి వాచ్‌మన్ - అంతవరకు తన జీవితంలో ఎన్నడూ ఒక పులిని చూసినవాడ కాకపోయినా, కంప్యూటర్ల భాషలో చెప్పాలంటే పులిని ఎదుర్కొనే 'ప్రోగ్రాం' అతని మెదడులో లేకున్నా ఏదో ఒకటి చేయగలడు. కనీసం చేసే క్రమంలో తన ప్రాణం పోగొట్టుకోగలడు.

ఇంకొక రకంగా చెప్పాలంటే మనిషి ఒక్కొక్క విషయానికి విడివిడిగా స్పందించడమే కాకుండ తన చుట్టూ వున్న పరిస్థితులకూ సమాజానికి ఒక మొత్తంగా స్పందించగలడు. దానిని ఒక మొత్తంగా ఆకళింపు చేసుకోగలడు

ఏ యంత్రమూ చేయలేని ఈ పని మనిషికి ప్రత్యేకమయిన మానవీయ లక్షణం. విడివిడిగా ఒక్కొక్క పని చేయడంలో యంత్రాల సహాయంతో తన నిపుణతను పెంచుకుంటూ, ఏ యంత్రానికీ సాధ్యంకాని సమగ్ర ప్రతిస్పందనను తన జీవన పథం చేసుకుంటూ, మానవీయతను సాధారణీకరించడం భవిష్యత్తులో మానవ సమాజం సాధించవలసిన లక్ష్యం.

సామ్రాజ్యవాదం ఈ లక్ష్యాన్ని కాదంటుంది. మనిషిని సమాజం ముందు, పరిస్థితుల ముందు, అల్పుడినీ అసహాయుడినీ చేస్తుంది. ప్రపంచం ఒక మొత్తంగా విశ్లేషణకు అందదని, మనకు అర్థంకాదని, అసలు ప్రపంచాన్ని ఒక మొత్తంగా తీసుకుంటే అందులో క్రమబద్ధతే లేదనీ, విడివిడి విషయాలను స్వల్పమయిన పరిధిలో అర్థం చేసుకోవడం మాత్రమే సాధ్యం అనీ, సామ్రాజ్య వాద భావజాలం అంటుంది. సర్రియలిజం నుండి అస్తిత్వవాదం (ఎగ్జిస్టెన్షియలిజం) దాకా అనేక తాత్విక రూపాలలో ఇది వ్యక్తం అయింది. (ఈ దృక్పధాలలో వేరే 'పాజిటివ్' అంశం ఏదీ లేదని కాదు). ప్రపంచం ఒక మొత్తంగా విశ్లేషణకే కాదు, ఆచరణకూ అందదని ఈ దృక్పథం అంటుంది. సంస్కరణలే తప్ప సమగ్రమయిన మార్పు సాధ్యం కాదంటుంది. సాంకేతికంగా ఉత్పాదకతను పెంచుకుంటూ పోగలమేగాని మొత్తం సమాజ నిర్మాణాన్ని మార్చే ప్రయత్నం సాధ్యం కాదంటుంది. పైగా అటువంటి ప్రయత్నం ఫాసిజానికి దారితీస్తుందంటుంది.

మన దగ్గర ఈ దృక్పథం మిధ్యావాదంతోనూ, ప్రపంచం అశాశ్వతం ఆత్మే శాశ్వతం అనే ఆధ్యాత్మికతత్వంతోనూ, చక్కగా కలగలిసిపోయింది. నిజానికి మనదేశంలో సీరియస్ అనగల రచయితలందరిలోనూ బలంగా వున్నది ఈ కలయికే. సామ్రాజ్యవాదపు నిరాశావాదం, బ్రాహ్మణుల ఆధ్యాత్మిక వాదాల కలయిక. వాళ్ల మాటలలోనే చెప్పాలంటే, 'మన ఆధ్యాత్మిక సంప్రదాయం పట్ల ఇవ్వాళ పాశ్చాత్యులు కూడ మొగ్గుచూపుతున్నారు. వాళ్ల సాంకేతిక పురోగతి వైపు, ఈ ప్రపంచాన్ని విప్లవాత్మకంగా మార్చడం అసాధ్యం అనే నిరాశా వాదం వైపు, మార్పు అనేది మిధ్య, జీవితం అశాశ్వతం, అనే మన ఆధ్యాత్మిక వాదులూ మొగ్గు చూపుతున్నారని వేరే చెప్పనవసరం లేదు.

దీనిని వ్యతిరేకించి, చారిత్రక ఆశావాదాన్నీ భౌతికవాదాన్నీ ప్రాతిపదికగా గల తాత్విక దృక్పధాన్ని సాహిత్యానికి భూమికగా నిలబెట్టే ప్రయత్నం కావాలి.

సమాజాన్ని ఒక మొత్తంగా మార్చడం ప్రజలకు సాధ్యం అనీ, మార్చడానికి అనుగుణ్యంగా తమను తాము మార్చుకోవడం కూడ సాధ్యం అని చెప్పే సాహిత్యం కావాలి. గతంలో జరిగిన, ఇవ్వాళ జరుగుతున్న ప్రజాపోరాటాల వెలుగులో ఈ సందేశాన్ని అందివ్వడం సాహిత్యం కర్తవ్యం కావాలి. ఆ కర్తవ్యాన్ని సాధించదల్చుకున్న ప్రతీ రచయితా ముందు తన ఆలోచనలనూ, తన చుట్టూ బలంగా వున్న ఆలోచలనూ విమర్శనాత్మకంగా పరిశీలించి అభ్యుదయకరమయిన తాత్విక దృక్పథాన్ని రూపొందించుకోవాలి.

## కార్యక్రమాలు

○ సెప్టెంబర్ 6న స్థానిక మున్సిపల్ హైస్కూలులో శ్రీకాకుళ సాహితి నిర్వహించిన బహిరంగసభలో "ప్రజాసాహితి" వర్కింగ్ ఎడిటర్ వాసిరెడ్డి నవీన్ గత రెండు దశాబ్దాల కథాసాహిత్యంమీద మాట్లాడారు. కె.వి.ఎన్. ఆచార్య అధ్యక్షత వహించారు.

○ సెప్టెంబరు 19న సోదర సాంస్కృతికసంస్థ "ప్రసారం" తాతాజీ శతజయంతి సభను స్థానిక సింక్‌హాల్‌లో నిర్వహించింది. ఈసభలో వక్తలు రామశాస్త్రి, రామారావునాయుడు, సాహితీ, పత్రికా, సినిమా రంగాలలో తాతాజీ గావించిన కృషికి నివాళులర్పిస్తూ - గ్రాంధికవాదంనుంచి వ్యావహారిక భాషోద్యమం వైపు మళ్ళిన వారి జీవిత క్రమపరిణామాన్ని వివరించారు.

○ శ్రీకాకుళ సాహితి "చర్చావేదిక" ఇటీవల నాలుగు సమావేశాలు జరిపింది. ఒక సమావేశంలో ఇంగ్లీషు లెక్చరర్ బి. కనకలింగేశ్వరరావు 'విక్టోరియా యుగ ఆంగ్లసాహిత్యం - సామాజిక నేపథ్యం' అనే అంశంపై మాట్లాడగా, మరో ఇంగ్లీషు లెక్చరర్ ఏ.వి. రెడ్డిశాస్త్రి రెండు సమావేశాల్లో "ఆధునిక ఆంగ్ల సాహిత్యం - నేపథ్యం" అన్న అంశంమీద మాట్లాడారు. ఈమూడు సమావేశాల్లోను రామారావు నాయుడు, రామకృష్ణ, విజయకుమార్, నాగరాజు, భాస్కర్, కాళిదాసు మొ॥ తమ రచనల్ని వినిపించారు. చివరకు చర్చ జరిగింది.

○ నవంబర్ 6న "చర్చావేదిక" నిర్వహించిన మరో సమావేశంలో సభ్యులు దివంగత కవులైన విద్వాన్ విశ్వం, డా॥ దాశరథి, తుమ్మల వెంకట్రామయ్యల మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. సుంకిరెడ్డి నారాయణ రెడ్డి ప్రసంగించారు.

— కన్వీనర్

శ్రీకాకుళ సాహితి